ప్రజాశక్తి

గురువారం 27 జులై 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

భట్టిప్రోలులో నీటమునిగిన వరినారు

వరినారు వర్షార్పణం

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో పలు చోట్ల పలు చోట్ల ఓ మోస్తరు వర్షాలు కురుస్తు న్నాయి. బాపట్ల జిల్లా, భట్టిప్రోలులో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మాగాణి భూ ముల్లో పోసిన వరి నారుమళ్లు వర్షార్పణ మయ్యాయి. గత ఐదు రోజులుగా ఏకధాటిగా వర్షం పడుతుండటంతో మొలక దశలో ఉన్న నారుమళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మండలం లో 15 వేల ఎకరాలకు గానూ దాదాపు ఆరు వేల ఎకరాలలో ఈ పరిస్థితి నెలకొంది. ప్రకా శం జిల్లా, రాచర్ల పరిధిలో నల్లమల అటవీ ప్రాంతంలో వరద నీరు చేరడంతో మండల పరిధిలోని జె.పుల్లలచెరువు గ్రామ సమీపంలో నల్లమల్ల అటవీ ప్రాంతంలోనున్న శ్రీ నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయ ప్రాంతంలోని నెమలిగుండం పొంగి పొర్లుతోంది. దోర్నాల-కర్నూలు ఘాట్ రోడ్డులో రోళ్లపెంట సమీపంలో ఆత్మకూరు పరిధిలో బుధవారం తెల్లవారుజామున కొండ చెరియ విరిగి రహదారికి అడ్డంగా పడిపోయాయి. చెట్లు విరిగి రహదారికి అడ్డం పడ్డాయి. దీంతో కర్నూలు నుంచి దోర్నాల, దోర్నాల నుంచి కర్నూలు వెళ్లే వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. ▶ 3లో

చీరాల కుందేరు డ్రైన్

ఆక్రమణల చెరలో కుందేరు డ్రైన్

రూ.కోట్ల విలువైన ప్రభుత్వ భూములు కబ్జా 8లో ▲

మాట్లాడుతున్న లోకేష్

ఒంగోలును
అన్ని విధాలా అభివృద్ధి చేస్తా..

- మంత్రి పదవి ఎందుకు పీకేశారు బాలినేని.?
- టిడ్కో ఇళ్లు, ఇళ్లపట్టాలు ఇవ్వలేదు..
- జిల్లాను ఫార్మా హబ్ గా మారుస్తా
- బహిరంగ సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒంగోలును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఒంగోలులో బుధవారం ప్రారంభమైంది. స్థానిక మంగమూరు రోడ్డులో ▶ 2లో

లోకేష్‌కు, జనార్ధన్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న టిడిపి కార్యకర్తలు

'సురక్ష'లో బాపట్లకు ప్రథమ స్థానం

కలెక్టర్ రంజిత్‌బాషా 4లో ▲

ఎస్‌డబ్ల్యుఎఫ్ నేత బీవీరావు కుమారుడు మృతి

బెంగళూరు ఆసుపత్రికి అవయవ దానం 4లో ▲

మణిపూర్‌లో మారణహోమాన్ని ఆపాలి

పలు చోట్ల నిరసనలు 5లో ▲

మున్సిపల్ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-చీమకుర్తి

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పూసపాటి వెంకటరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పాదయాత్ర సమయంలో మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఆ హామీని విస్మరించారని విమర్శించారు. కార్మికులను రెగ్యులర్ చేసే వరకూ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు పూసపాటివెంకటరావు,సిఐటియు మండల అధ్యక్షులు బి.వీరాంజనేయులు, పట్టణ నాయకులు అల్లడి కోటేశ్వరరావు, పద్మ, మురారి, రమణ, సురేఖ, ఏడుకొండలు, విక్టర్, పాల్,పాపయ్య పాల్గొన్నారు.

వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన డిఎస్‌పి

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని వెంగళాయపల్లి దళిత కాలనీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో స్థలం వివాదాస్పదంగా మారింది. వివాదాస్పద స్థలాన్ని కనిగిరి డిఎస్‌పి రామరాజు, సిఐ రామకృష్ణారెడ్డి బుధవారం పరిశీలించారు. గ్రామంలోని పాఠశాల వద్ద రోడ్డు ప్రక్కన ఉన్న స్థలంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు పనులు చేపట్టారు. అయితే అదే గ్రామానికి చెందిన పరిశపోగు చలపతి అది తమ స్థలం అంటూ బంధువుల ద్వారా స్థలమంటూ ఎస్‌పి దృష్టికి తీసుకెళ్లాడు. ఎస్‌పి ఆదేశాలకు మేరకు విగ్రహం ఏర్పాటు చేస్తున్న స్థలాన్ని డిఎస్‌పి, సిఐ పరిశీలించారు. అనంతరం ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి మాట్లాడారు. తమ వద్ద ఉన్న ఆధారాలతో కనిగిరి రావాలని సూచించారు. ప్రస్తుతం ఎలాంటి నిర్మాణం చేపట్టరాదని, ఇరువర్గాలకు శాంతియుతంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిపల్లి ఎస్ఐ ఎ.నాగేశ్వరరావు, విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు ఇస్సాక్, అనోక్, పి.అప్పలయ్య తదితరనేలే పాల్గొన్నారు.

ఇరు గ్రూపుల వారితో మాట్లాడుతున్న డిఎస్‌పి

ఒంగోలును

అన్ని విధాలా అభివృద్ధి చేస్తా..

(మొదటిపేజీ తరువాయి)

బహిరంగ సభకు హాజరైన అశేష జనవాహిని ఉద్దేశించి నారా లోకేష్ మాట్లాడారు. ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి మంత్రి పదవిని జగన్ ఎందుకు పీకేసాడో చెప్పాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గం అభివృద్ధిని అడిగినందుకు పీకేశాడా లేక అవినీతి, హవాలా, కుంభకోణాల కారణంగా పీకేశాడో చెప్పాలన్నారు. 2019లో భారీ మెజారిటీతో బాలినేని శ్రీనివాసరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించారని, ఒంగోలు ఏమైనా అభివృద్ధి చెందిందా.. అని ప్రశ్నించారు. ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? అని అడిగారు. ఒంగోలు అభివృద్ధి నాలుగేళ్ల క్రితం ఎక్కడ ఉందో అక్కడే ఆగిపోయిందని, జగన్ పాలనలో ఒంగోలుకి అన్యాయం జరిగిందన్నారు. ఒంగోలుకి జగన్ అనేక హామీలు ఇచ్చాడని, టిడ్కో ఇళ్లు ఉచితంగా ఇస్తానని ఇవ్వలేదన్నారు. 25 వేల మందికి ఇళ్ల పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చి ఇవ్వలేదని, రూ.339 కోట్లతో ఒంగోలు ప్రజల దాహం తీరుస్తానని చెప్పి తీర్చలేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఒంగోలులో తాగునీటి సమస్యని శాశ్వతంగా పరిష్కరిస్తామని, వాటర్ గ్రిడ్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ సురక్షిత తాగునీరు అందిస్తామన్నారు. టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఏర్పాటు చేస్తామన్నారు. కొత్తపట్నం రోడ్డులోని బకింగ్ హామ్ కెనాల్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని పూర్తి చేస్తామని పోతురాజు కాలువ ఆధునీకరణ పనులు పూర్తి చేస్తామన్నారు.

ఒంగోలియన్స్ పవర్ అదిరిపోయిందని, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఒంగోలియన్స్ ఉంటారన్నారు. ఒంగోలు గడ్డపై పాదయాత్ర చెయ్యడం తన అదృష్టమన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజలు జిల్లా ప్రజలు 2019లో టిడిపి గౌరవాన్ని నిలబెట్టి 4 సీట్లు గెలిపించారని, 2024లో అధికారంలోకి వచ్చిన వెంటనే ఉమ్మడి ప్రకాశం జిల్లాను గుండెల్లో పెట్టుకొని అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లాను ఫార్మా హబ్ మారుస్తామన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టును నాశనం చేశాడని, గేటు కొట్టుకుపోయి ప్రాజెక్టులోని నీరు మొత్తం ఖాళీ చేశారన్నారు. 12 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఏషియన్ పల్ప్ అండ్ పేపర్ పరిశ్రమను తీసుకొస్తే జగన్ తన్ని తరిమేశాడన్నారు. ఒంగోలు నగరం టిడిపి హయాంలో అభివృద్ధి చెందిందని, దామచర్ల జనార్ధన్ రావు పోరాడి నిధులు సాధించారన్నారు. 2014 నుండి 2019 కాలంలో ఒంగోలు ఎలా అభివృద్ధి చెందిందో ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలన్నారు.

కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దనరావు, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, మాజీ ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్ రెడ్డి, బిఎన్ విజయ్‌కుమార్, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గూడూరి ఎరిక్షన్‌బాబు, కందుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, వైవి సుబ్బారావు, మేడికొండ మోహన్‌రావు, పాలపర్తి లక్ష్మీనారాయణ, కొరారి నాగేశ్వరరావు, షేక్ ఖలీల్‌బాషా, పెద్దిశెట్టి చంద్ర, పెద్దిశెట్టి వరలక్ష్మి, కె.కుసుమ కుమారి, మండవ లావణ్య, జి.మేరీ రత్నకుమారి పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తా : ఐవిరెడ్డి

గిద్దలూరు : పార్టీ అధిష్టానం ఆదేశిస్తే గిద్దలూరు నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని వైసిపి నియోజకవర్గ నాయకుడు ఐవి. రెడ్డి తెలిపారు. గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐవి.రెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశిస్తే రాబోవు ఎన్నికలలో గిద్దలూరు నియోజక వర్గం నుంచి వైసిపి తరపున ఎమ్మెల్యేగా బరిలోకి దిగుతానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు ఉపాధి కోసం కాగిత పరిశ్రమ,యువత కోసం ఫుడ్ ప్రాసెస్సింగ్ ప్రాజెక్టు తీసుకొచ్చేందుకు కృషిచేస్తానని తెలిపారు. నవంబర్ నుంచి 90 రోజుల పాటు పాదయాత్ర నిర్వ హిస్తామని తెలిపారు. పాదయాత్ర ద్వారా ప్రతి కుటుంబానికి నవరత్నాల వల్ల కలిగే మేలు గురించి వివరించనున్నట్లు తెలిపారు.

ప్రకటన

బాపట్ల జిల్లా, కొరిశపాడు మండలం, మేదరమెట్ల కాపురస్తురాలు, శ్రీనివాసరావు గారి భార్య సింగమనేని అనంతలక్ష్మి నాకు ఇచ్చిన సంజాయిషి మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింటు అయిన సింగమనేని అనంతలక్ష్మి గారు అద్దంకి నుండి మేదరమెట్ల గ్రామం వెళ్ళుచుండగా ఆమెకి సంబంధించిన ఆస్తి తాలుకు దస్తావేజులు ఉన్న బ్యాగ్గు పోయినది. సదరు బ్యాగ్గులో ఉన్న దస్తావేజులు నెంబర్లు: 3515/2017, 7940/2011 మరియు 2617/2002, SRO అద్దంకి. సదరు దస్తావేజులు ఎవ్వరికైనా దొరికినయెడల సదరు సింగమనేని అనంతలక్ష్మి గారికి గాని, మా అడ్వకేట్ ఆఫీస్‌లో గాని, అందజేయవలసినదిగా కోరు చున్నాము. సదరు దస్తావేజులు ఎవ్వరికైనా దొరికి నచో, వారు సదరు దస్తావేజులతో ఎలాంటి లావా దేవీలు జరిపినను అట్టి లావాదేవీలు మా క్లయింటు పైబడ్డవరసజాలవని యావన్మందికి తెలియ జేయడమైనది. మరియు మా క్లయింటు తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురు.

అద్దంకి
తేది: 26-07-2023

ఇట్లు
శ్రీ తేల్లప్రోలు క్రిష్ణయ్య,
అడ్వకేట్, అద్దంకి

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS : 233/2022

Between:-

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పర్చూరు బ్రాంచి .... వాది

మరియు

ఉప్పలపాటి సుధాకరబాబు వగైరాలు... ప్రతివాదులు

To

D1) ఉప్పలపాటి సుధాకరబాబు S/o బ్రహ్మానందం Door No. 1-112, గొల్లపూడి, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా,

పై నంబరు గల దావాను మీ పై దాఖలుచేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపినాను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది. 04-08-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెనినది లేని ఎడల మీ పరోక్షమునందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది :- 04-08-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

దావా సమను

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS :178/2021

Between :-

ఊటుకూరి గీతవాణి ..... వాది

మరియు

మద్దిన చెంచు సుబ్బారావు @ సుబ్బారావు (died) వగైరాలు ..... ప్రతివాదులు

To

D4) మద్దిన హరిప్రసాద్ S/o లేటుచెంచుసుబ్బారావు @ సుబ్బారావు యాదవబజారు, స్వర్ణ, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా

పై నంబరు గల దావాను మీపై దాఖలు చేసి మీకు ఎన్ని మార్లు దావా సమన్లు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది. 01-08-2023 న ఉ 10-30 ని.లకు, వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెనినది. లేనియెడలమీ పరోక్షము నందు దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది: 01-08-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IA 338/2021 in **OS :178/2021**

Between:-

ఊటుకూరి గీతవాణి ... పిటీషనరు

మరియు

మద్దిన చెంచుసుబ్బారావు ఏ సుబ్బారావు (died) వగైరాలు ..... రెస్పాండెంట్స్

To

R4) మద్దిన హరిప్రసాద్ S/oలేటు చెంచుసుబ్బారావు @ సుబ్బారావు యాదవబజారు, స్వర్ణ, కారంచేడు మండలం, బాపట్ల జిల్లా.

పై నంబరు గల పిటీషను మీ పై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపినను చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా ది .01-08-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెనినది లేనియెడల మీ పరోక్షమునందు పిటీషను విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి అనుమతితో //

వాయిదా తేది: 01-08-2023

ఇట్లు
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఒంగోలు బ్రాంచి : ఒంగోలు, ప్రకాశం జిల్లా

డిమాండ్ నోటీస్

ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ వివిధ ఆస్తులపై ఋణసహాయం ద్వారా ఋణగ్రహీత : 1) సయ్యద్ మస్తాన్‌బీ, భర్త: షేక్ మొహ్మద్ ఫజల్, పీర్లమన్యం, 11వ లైన్, క్రిస్ట్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా, కర్నూలు రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా – 523002. మరొక చిరునామా : సయ్యద్ మస్తాన్‌బీ, భర్త: శ్రీ షేక్ మొహ్మద్ ఫజల్, సర్వే నెం. 116/1ఏ1ఏ, ప్లాట్ నెం. 54, కరుణ కాలనీ, ఇస్లాంపేట–1, ఒంగోలు, ప్రకాశం జిల్లా – 523002. 2) శ్రీ షేక్ మొహ్మద్ ఫజల్, తండ్రి : షేక్ షాలేహా, పీర్లమన్యం, 11వ లైన్, క్రిస్ట్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా, కర్నూలు రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా – 523002. మరొక చిరునామా : శ్రీ షేక్ మొహ్మద్ ఫజల్, తండ్రి : షేక్ షాలేహా, సర్వే నెం. 116/1ఏ1ఏ, ప్లాట్ నెం. 54, కరుణ కాలనీ, ఇస్లాంపేట–1, ఒంగోలు, ప్రకాశం జిల్లా – 523002. వారు వివిధ రకాల లోన్‌ల నిమిత్తం మొత్తం రూ. 4,00,000/- (అక్షరాలా నాలుగు లక్షల రూపాయలు మాత్రమే) మంజూరు చేయబడినవి. బ్యాంక్ పేరున సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పిస్తూ, టైటిల్ డీడ్స్ డిపాజిట్ చేయడం ద్వారా మీచే తనఖా పెట్టబడిన ఆస్తుల వివరాలు దిగువ తెలుపబడినవి. మీరు మా ఒంగోలు బ్రాంచి వద్ద బకాయి ఉన్న ఋణాన్ని చెల్లించడంలో విఫలమైనందున, రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాచే జారీ చేయబడిన మార్గదర్శక సూత్రాల ప్రకారం మీ ఖాతాను ది. 31–03–2019న నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినవి. బ్యాంకుకు బకాయి మొత్తం రూ. 11,21,185/- (అక్షరాలా పదకొండు లక్షల ఇరవై ఒక్క వేల నూట ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ ఋణమొత్తాన్ని తిరిగి చెల్లించమని మిమ్ముల్ని కోరుతూ ది. 20-07-2023న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఈ నోటీసులు తిరిగివచ్చిన కారణంగా ఈ పేపరు ప్రకటన ప్రచురించడమైనది. పైన తెలిపిన వ్యక్తులైన మీరు, ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులోని నిబంధనల ప్రకారం పైన తెలిపిన విధంగా మీరు చెల్లించవలసిన బకాయి మొత్తములను భవిష్యత్ వడ్డీ మరియు ఇతర ఖర్చులు, వ్యయాలతో పాటు తిరిగి చెల్లించడంలో విఫలమైతే చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సదరు చట్టంలోని వర్తించే ఏవేని ఇతర నిబంధనల క్రింద వివరించిన అన్ని లేదా ఏదేని హక్కులకు బ్యాంకు వినియోగించుకుంటుంది. చట్టంలోని ఏవేని ఇతర చర్యలు లేదా చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టుటకు బ్యాంకుకుగల హక్కుకు ప్రతికూల అభిప్రాయం లేకుండా ఈ నోటీసును జారీచేయడమైనది.

స్థిరాస్తి వివరములు :

ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ డివిజన్, ఒంగోలు రూరల్, ఒంగోలు మున్సిపాలిటీ, కరుణ నగర్, సర్వే నెం. / ఖాతా నెం / డి.నెం. 116/1ఏ1ఏ, వార్డు నెం. 1, ప్లాట్ నెం. 54 వద్ద 96.89 చ॥గ॥లు లేదా 81.31 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలము. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 54ఎ, దక్షిణం : ప్లాట్ నెం. 59, పడమర : ప్లాట్ నెం. 53ఎ, ఉత్తరం : బజారు.

ప్రదేశం : ఒంగోలు
తేది : 20-07-2023

సం/- చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి,
సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

109 పొగాకు

బేళ్లు తిరస్కరణ

కొండపి : కొండపి పొగాకు వేలం కేంద్రానికి మండల పరిధిలోని ధర్మవరం, కోయవారిపాలెం, వెంకట కృష్ణాపురం, ముక్కోడి పాలెం, తాటాకులపాలెం గ్రామాలకు చెందిన రైతులు 1,104 పొగాకు బేళ్లను బుధవారం అమ్మకానికి తెలిపారు. అందులో 995 బేళ్ల కొనుగోలు అమ్ముడు పోయాయి. వివిధ కారణాల చేత 109 బేళ్లను తిరస్కరించారు.

PODILI NAGARAPANCHAYAT

e-procurement tender notice Roc.No.115/2021/E1-14 ,Dt: 26.07.2023

NIT.No. 07/2022-23 /PNP &11 to 13/2022-23/PNP & 18 to 20 /2022-23/PNP

&

11/2022-23/PNP to 16/2022-23/PNP & 18/2022-23/PNP

(Fourteen Works)

15th Finance Commission -Rs:48,13,591.00 Lakhs

GGMP Grant Rs: 2,50,000.00 Lakhs

Further Details can be seen at "e-procurement Market place in www.apeprocurement.gov.in officer inviting bids Commissioner- Podili Nagara Panchayat-Prakasam (Dt), Andhra Pradesh.

Ph No:9494881376

Sd/-XXXXXXXXXXXXXX
Commissioner

Podili Nagara Panchayat

ఉరేసుకొని యువతి ఆత్మహత్య

ప్రజాశక్తి-చెరుకుపల్లి

ఉరేసుకొని యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని నడింపల్లి గ్రామంలో బుధవారం జరిగింది. చెరుకుపల్లి పోలీసుల కథనం ప్రకారం మండల పరిధిలో నడింపల్లి గ్రామానికి చెందిన కోరుమల్లి యామిని(22) అనే యువతి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. నడింపల్లి గ్రామానికి చెందిన కోరుమల్లి రాములు క్షవర వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా, తల్లి ఒక ప్రైవేట్ స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తోంది. హైదరాబాదులో కోచింగ్ తీసుకుంటున్న యామిని పనిమీద ఈ నెల 23వ తారీకున స్వగ్రామం నడింపల్లి వచ్చింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న టిడిపి నాయకులు

రహదారి విస్తరణ పనులు పరిశీలించండి

ప్రజాశక్తి-బాపట్ల: బాపట్ల పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా విద్యుత్ స్తంభాల తొలగింపు, సైడ్ డ్రైనేజీ నిర్మాణలలో అధికారుల మధ్య సమన్వయం లేక అవకతవకలు జరుగుతున్నాయని, క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్‌కు, పట్టణ విద్యుత్ ఏఈ పెరుగు శ్రీనివాసరావుకు టిడిపి నాయకులు వినతిపత్రం అందజేశారు. వర్షాల కారణంగా డ్రైనేజీల నుంచి మురుగునీరు పొంగి రోడ్ల మీద నిలవకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ సూచనల మేరకు వినతిపత్రం అందజేసిన వారిలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, కావూరి శ్రీనివాసరెడ్డి, ఫరీద్ మస్తాన్, రామసుబ్బారావు, వెంకట్రావు పాల్గొన్నారు.

వరి నారు వర్షార్పణం

- వర్షాలకు మొలక దశలో దెబ్బతిన్న నారుమళ్లు
- నల్లమలలో పొంగి పొర్లుతున్న 'నెమలిగుండం'

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మాగాణి భూముల్లో పోసిన వరి నారుమళ్లు వర్షార్పణం అయ్యాయి. గత ఐదు రోజులుగా ఏకధాటిగా వర్షం పడుతుండటంతో మొలక దశలో ఉన్న నారుమళ్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. మండలంలో 15 వేల ఎకరాలకు గాను దాదాపు ఆరు వేల ఎకరాలలో ఈ పరిస్థితి నెలకొంది. అక్కడక్కడా వెయ్యి ఎకరాల వరకు వెద సాగు చెయ్యగా మరో ఐదు వేల ఎకరాల వరకు ముందుగానే నారుమడులు పోశారు. మండలంలో ఐలవరం, అద్దేపల్లి, సూరేపల్లి, కోనేటిపురం, పల్లెకోన, రాచూరు గ్రామాలలో పోసిన నారు వర్షాలకు దెబ్బతిందని రైతులు పేర్కొంటున్నారు. నీరు అధికమై దెబ్బతింటున్న ఐలవరం, అద్దేపల్లితో పాటు పలు గ్రామాలలో ఎంతోకొంత నారును బతికించుకోవటం కోసం ఆయిల్ ఇంజన్లతో నీటిని బయటకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు. ఇదిలావుండగా సుమారు పది వేల ఎకరాల వరకు మెట్ట దుక్కులు లేక పొలాలు బీళ్లుగా మారాయి. దీనికి తోడు కురుస్తున్న వర్షాలకు పొలాలు నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి. దెబ్బతిన్న నారుమళ్ల స్థానంలో మరోమారు విత్తనాలు సాగుచెయ్యక తప్పదని, అదనంగా ఎకరాకు మరో మూడు వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుందని వాపోతున్నారు. పెరిగిన ఖర్చులతో వ్యవసాయం గిట్టుబాటు కాకపోయినా కౌలుకు అలవాటుపడి అప్పులు తీరకపోయినా సాగు తప్పటం లేదని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఉధృతంగా ప్రవహిస్తున్న నెమలిగుండం

పొంగిపొర్లుతున్న 'నెమలిగుండం'

రాచర్ల: నల్లమల్ల అటవీ ప్రాంతంలో గత రెండు రోజులుగా వర్షం కురుస్తోంది. దీంతో వరద నీరు పోటెత్తింది. వరద నీరు చేరడంతో మండల పరిధిలోని జె పుల్లలచెరువు గ్రామ సమీపంలో నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న నెమలిగుండ్ల రంగనాయక స్వామి ఆలయ ప్రాంతంలోని నెమలిగుండం పొంగిపొర్లుతోంది. దీంతో నెమలిగుండం వైపు ప్రజలు రావద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. నెమలిగుండం నుంచి పొంగిపొర్లుతున్న వరద నీరు గుండ్లకమ్మ వాగు ద్వారా కంభం చెరువుకు చేరుతోంది.

విరిగిన కొండచరియలు.. నిలిచిన ట్రాఫిక్

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాల-కర్నూలు ఘాట్ రోడ్డులో రోళ్లపెంట సమీపంలో ఆత్మకూరు పరిధిలో బుధవారం తెల్లవారుజామున కొండ చెరియలు విరిగి రహదారికి అడ్డంగా పడిపోయాయి. అలాగే చెట్లు విరిగి రహదారికి అడ్డం పడ్డాయి. దీంతో కర్నూలు నుంచి దోర్నాల, దోర్నాల నుంచి కర్నూలు వెళ్లే వాహనాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. చీకటి కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అలాగే రోళ్లపెంట సమీపంలోనూ తెల్లవారుజామున మరో చెట్టు విరిగి రహదారికి అడ్డంగా పడింది. దోర్నాల ఎస్ఐ అంకమరావు, ఆత్మకూరు పోలీసులు కలిసి రోడ్డుపై పడ్డ బండరాళ్లను చెట్లను తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు. దోర్నాల ఎస్ఐ అంకమరావుకు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డుపై విరిగిపడిన కొండచరియలు

మురుగు పారదు.. కంపు పోదు

5వ వార్డులో అధ్వానంగా డ్రైనేజీ ● కాలువలపై అడ్డగోలుగా నిర్మాణాలు ● దుర్వాసనతో అల్లాడుతున్న స్థానికులు

ప్రజాశక్తి-చీరాల

పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా తయారైంది చీరాల పురపాలక సంఘం అధికారుల పనితీరు. స్వచ్ఛతలో రాష్ట్రంలోనే ఎంతో ముందు ఉన్నామంటూ ప్రగల్బాలు పలుకుతూ ప్రచారాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. వాస్తవ రూపంలోకి వెళితే ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నరీతిలో పలు వార్డులలో పారిశుధ్యం, డ్రైనేజీ పారుదల లేక కాలువలన్నీ మురుగుతో కంపు కొడుతున్నాయి. దీంతో దుర్వాసనతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. అందుకు నిదర్శనంగా పట్టణంలోని పేరాల 5వ వార్డులో నిత్యం అధికారుల తీరును ప్రశ్నిస్తూ అక్కడ పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. డ్రైనేజీ మురుగునీరు పారుదల లేక ఎక్కడ నీరు అక్కడే నిలిచి ఉండడంతో కాలవల నుంచి వస్తున్న వ్యర్థాల దుర్వాసనతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. డ్రైనేజీ కాలువలపై కొందరు గృహ నిర్వాహకులు కాలువలను మూసివేస్తూ మొక్కలు పెంచుతూ మురుగు నీరు పారుదలకు అంతరాయం కలిగిస్తూ ఉండటంతో ఆ ప్రాంతంలోని ప్రజలు అక్కడ నివసించేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అన్నదాత వారి వీధిలో ఆ ప్రాంతంలో నివాసం ఉండే సరస్వతి అనే ఓ మహిళ మాత్రం తొలుత కాలువపై ఉన్న నిర్మాణాలను తొలగించినప్పటికీ తిరిగి రోజుల వ్యవధిలోనే మరల కాలువపై నిర్మాణాన్ని చేపట్టింది. ఎవరైనా ప్రశ్నిస్తే తనదైన శైలిలో ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల పేర్లతో కాలువపై నిర్మించిన కట్టడాలను తొలగించకుండా కాలయాపన చేస్తూ అధికారులను సైతం మౌనం వహించేలా చేస్తూ మురుగునీరు పారుదలకు అంతరాయం కలిగిస్తోంది. ఆ పక్కనే 25 అడుగుల మేర కాలవను కూడా ఎలాంటి మ్యాన్ హెూల్స్ లేకుండా బండలతో పూర్తిగా మూసివేశారు. దీంతో ఆ మహిళ తీరుపై అవార్డు ప్రజలందరూ విస్తుపోతూ తమకో న్యాయం ఆమెకో న్యాయమా అంటూ అధికారుల తీరును దుయ్యబడుతున్నారు. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి మురుగు నీటి కాలవను కప్పేస్తూ ఏర్పాటు చేసిన నిర్మాణాలను తొలగించి డ్రైనేజీలో మురుగు నీరు పారే విధంగా చేసి తమను రోగాల బారిన పడకుండా తమ వార్డు ప్రజలను కాపాడాలని అంటున్నారు. మున్సిపల్, సచివాలయం పారిశుధ్య విభాగ అధికారులు ఆయా వార్డులను పర్యవేక్షిస్తూ పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని స్థానికులు కోరుకుంటున్నారు.

కాలువను మూసేస్తూ నిర్మించిన సిమెంటు దిమ్మలు, డ్రైనేజీ పారుదల లేక నిలిచిన మురుగునీరు

పారుదలకు ఆటంకం కలిగిస్తే చర్యలు: కమిషనర్ రామచంద్రారెడ్డి

పారిశుధ్యం, మురుగనీరు పారుదలకు అంతరాయం కలిగించే విధంగా కాలువలపై నిర్మాణాలు చేపట్టి వాటి ద్వారా డ్రైనేజీ పారుదలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి హెచ్చరించారు. ఐదవ వార్డు అన్నదాత వారి వీధిలో కాలువలను పూర్తిగా మూసివేసిన ఇండ్లను గుర్తించి నిర్వాహకులతో మాట్లాడామని, వారికి కొంత సమయం ఇచ్చామని, నిర్వాహకులు తొలగించకపోతే జెసిబితో కాలువపై ఏర్పాటు చేసిన నిర్మాణాలను తొలగిస్తామని అన్నారు. తక్షణమే వార్డును సందర్శించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ఆయన స్పష్టం చేశారు.

అక్రమంగా మద్యం అమ్మితే చర్యలు: ఎస్ఐ

ప్రజాశక్తి-చిన్నగంజాం

అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు అయ్యి ఒంగోలు జైలుకు తరలించిన ఘటన మండలంలోని అడివిదీపాలెంలో జరిగింది. ఎస్ఐ కె సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. అడివిదీపాలెం గ్రామానికి చెందిన వడ్లమూడి సత్యనారాయణ తను నిర్వహించే దుకాణంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్టు మంగళవారం రాత్రి సమాచారం వచ్చినట్టు తెలిపారు. ఈ మేరకు తన సిబ్బందితో దాడి చేయగా అతని వద్ద 15 సిల్వర్ స్ట్రిప్స్ విస్కీ బాటిళ్లు లభించాయన్నారు. నిందితుని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించామన్నారు. అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

రోడ్డు పక్కకు దూసుకెళ్లిన బస్సు

తృటిలో తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-కొమరోలు

ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయిన టూరిస్టు బస్సు రోడ్డు దిగి పక్కకు ఒరిగిన సంఘటన ప్రకాశం జిల్లా కొమరోలు సమీపంలో బుధవారం వేకువ జామున జరిగింది. తృటిలో ప్రమాదం తప్పింది. వివరాలిలా ఉన్నాయి.. మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ నుంచి తిరుమల వెళుతున్న టూరిస్టు బస్సు ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయే ప్రయత్నంలో రోడ్డు దిగడంతో పక్కకు ఒరిగింది. డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేయడంతో భారీ ప్రమాదం తప్పింది. దీంతో కొమరోలు పోలీసులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. బస్సులో ఉన్న 60 మంది ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

రైలు నుంచి జారిపడి మహిళ మృతి

ప్రజాశక్తి-బాపట్ల: రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని మహిళ మృతి చెందిన సంఘటన బాపట్ల రైల్వేస్టేషన్ మూడో నెంబర్ ప్లాట్ ఫారం చివర్లో ఉప్పరపాలెం రైల్వే గేటు సమీపంలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. ప్రభుత్వ రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒంగోలు వైపు నుంచి విజయవాడ వైపునకు వెళుతున్న రైలులో నుంచి గుర్తు తెలియని మహిళ బాపట్ల రైల్వే స్టేషన్‌లోని మూడో నెంబర్ ప్లాట్ ఫాం చివర.. రైలు పట్టాలకు ప్లాట్ ఫామ్‌కు మధ్యలో జారిపడి మృతి చెంది పడిఉందన్నారు. మృతురాలి వద్ద తమిళనాడు రాష్ట్రం చెంగల్ పట్టు రైల్వేస్టేషన్ నుంచి కర్నూలు సిటీకి రైలు ప్రయాణం టికెట్ ఉన్నట్లు గుర్తించామన్నారు. మృతురాలి వివరాలు సేకరిస్తున్నట్లు వివరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు. మృతురాలి ఒంటిపై ఆకుపచ్చ టాప్, తెల్లని ప్యాంటు ఉన్నట్లు చెప్పారు. గుర్తించిన వారు బాపట్ల జిఆర్పి పోలీసులను సంప్రదించాలని కోరారు.

ఆగిన లారీని ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొండపి: ఆగిన లారీని ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కొండపిలోని టంగుటూరు రోడ్డులో చోటు చేసుకుంది. మండలంలోని గోగినేనివారిపాలెం గ్రామానికి చెందిన షేక్ మస్తాన్ వలి(45) తన సొంత గ్రామం నుంచి ద్విచక్ర వాహనంపై కొండపి వస్తున్నాడు. మార్గమధ్యంలో కొండపి- టంగుటూరు రోడ్డులో హెచ్‌పి పెట్రోల్ బంకు దగ్గర సిమెంట్ లారీ ఎటువంటి సూచనలు లేకుండా రోడ్డు మీద ఆగి ఉంది. కొండపికి వస్తున్న మస్తాన్‌వలి ఎదురుగా వస్తున్న వాహనాల లైటింగ్ దెబ్బకి అర్థంకాక రోడ్డు మీద ఆగిన ఉన్న సిమెంట్ లారీని బలంగా వెనుక నుంచి ఢీకొన్నాడు. ఆ ఘటనలో తలకు, ఛాతీకి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని 108లో ఒంగోలు రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించినట్లు సిబ్బంది తెలిపారు.

స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే కరణం

ప్రజాశక్తి-వేటపాలెం: మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ పరిధిలో పేద ప్రజలకు నివేశన స్థలాన్ని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి బుధవారం పరిశీలించారు. త్వరలో ఎవరి స్థలాలు వారికి కేటాయించి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లేళ్ల శ్రీధర్, కట్టా గంగయ్య, సాధు రాఘవ, దంతం మంతు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

'సురక్ష'లో బాపట్లకు ప్రథమ స్థానం : కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

'జగనన్న సురక్ష' కార్యక్రమాలలో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా తెలిపారు. గృహ నిర్మాణాలు, గడప గడపకూ మన ప్రభుత్వం, నాడు-నేడు పనులు, జగనన్న సురక్ష, భూముల రీ సర్వే పనులపై కలెక్టరేట్ నుంచి బుధవారం వీక్షణ సమావేశం ద్వారా ఆయన సమీక్షించారు. జగనన్న సురక్ష కార్యక్రమాలలో భాగంగా బాపట్ల జిల్లాలో నాలుగు లక్షల సర్టిఫికెట్లను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని కలెక్టర్ ప్రకటించారు. ఏపీ సేవా పోర్టల్ ద్వారా ప్రజలకు ఉత్తమ సేవలందించడంలోనూ జిల్లా యంత్రాంగం సమర్థంగా పనిచేసిందని, మంచి ఫలితాలు లభించాయని అన్నారు. సర్టిఫికెట్ల జారీపై రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి జిల్లా యంత్రాంగానికి ముఖ్యంగా వాలంటీర్లకు ప్రత్యేకంగా ప్రశంసలు అందాయని కలెక్టర్ చెప్పారు. అన్ని మండలాలలోని వాలంటీర్లను అధికారులు ప్రశంసించాలన్నారు.

జగనన్న కాలనీలలో గృహ నిర్మాణాలు సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. పక్కా

వీక్షణ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ భాషా

గృహాల నిర్మాణాలలో రేపల్లె డివిజన్ పరిధిలోని మండలాలన్నీ పురోగతి తక్కువగా ఉన్నాయని చెప్పారు. గడిచిన రెండు వారాలలో సరిగా పని చేయకపోవడంతో వేమూరు, బాపట్ల గృహ నిర్మాణ శాఖ డిఇలకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలన్నారు.

అలాగే చుండూరు ఎంపీడీవోకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలన్నారు. చుండూరు మండలంలోని గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లను సస్పెండ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తహాశీల్దారు, ఎంపీడీవోలు కలెక్టర్ అనుమతి లేకుండా సెలవులు పెట్టరాదని స్పష్టం చేశారు. బుధ, గురువారాలలో ఇంజనీరింగ్ అధికారులు, మండల స్థాయి అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఆగస్టు 15వ తేదీలోగా నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలని తెలిపారు. అధికారులు నిర్లిప్తంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. గడప గడపకూ మన ప్రభుత్వం పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్ తెలిపారు. జిల్లాలో 320 గ్రామ సచివాలయాల పరిధిలో పనులు ప్రారంభమయ్యాయన్నారు. 177 సచివాలయాల పరిధిలో పనులు పెండింగ్‌లో ఉండడంపై ఆరా తీశారు. భూముల రీ సర్వే పూర్తి చేయాలన్నారు. సర్వే చేసిన భూములలో హద్దురాళ్ళు వేయడం కోసం ప్రభుత్వం రూ.20 లక్షల నిధులను జిల్లాకు విడుదల చేసిందని అన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె లక్ష్మీశివజ్యోతి, ఆర్డీవోలు జి రవీందర్, పి సరోజిని, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మండలాల నుంచి తహశీల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న జిల్లా పశువైద్యాధికారి హనుమంతరావు

పాడిపశువుల పోషణలో జాగ్రత్త వహించాలి

ప్రజాశక్తి-పంగులూరు

పాడి పశువులు చూడు పశువులు విషయంలో పశుపోషకులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని, బాపట్ల జిల్లా పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ హనుమంతరావు కోరారు. పశు విజ్ఞాన బడి కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని రేణింగవరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కాలంలో పాడి పశువులు, చూడిగేదెల విషయంలో తీసుకోవలసిన సూచనలను ఆయన వివరించారు. గొర్రెలు, మేకలలో వచ్చే వ్యాధుల గురించి, వాటి నివారణ చర్యలు గురించి కూడా డాక్టర్ హనుమంతరావు వివరించారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డులు కోసం ఎలా దరఖాస్తు చేయాలో పశుపోషకులకు వివరించారు. ధారామృతం లాభాలు, ఆవశ్యకతను గురించి తెలియజేశారు. నాలుగు నుంచి ఎనిమిది నెలల దూడల్లో బ్రూసిల్ల టీకాలను వేయించాల్సిన ఆవశ్యకతను గురించి తెలిపారు. దూడల పోషణలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డాక్టర్ వెంగళరావు వివరించారు. ఈ కార్యక్రమంలో ముప్పవరం పశువైద్యాధికారి డాక్టర్ వైడిఎన్ మల్లేశ్వరి, పశు సంవర్ధక సహాయకులు పద్మనాభం, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

కోటయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

చిరస్మరణీయుడు ప్రగడ కోటయ్య

ప్రజాశక్తి-చీరాల

చేనేతల అభివద్ధికి అహర్నిశలు కషి చేసిన ప్రజాబంధు ప్రగడ కోటయ్య సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. బుధవారం ప్రగడ కోటయ్య 109వ జయంతి సందర్భంగా వాడరేవు బస్టాండ్ సెంటర్ సమీపంలో ఉన్న కోటయ్య విగ్రహానికి ఎమ్మెల్యే కరణం బలరాం, నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చేనేతలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపైన చట్టసభలలో ప్రస్తావిస్తూ వారి సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ జైసన్ బాబు, కౌన్సిలర్ గోలి స్వాతి, జగదీష్, బత్తుల అనిల్, కీర్తి వెంకటరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి-చీరాల

బాపట్ల జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ కార్యాలయం, సీడాప్ మరియు ఉపాధి కల్పన వారి సంయుక్త ఆధ్వర్యంలో ఆగష్టు 1 తేదీన వైఎ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్స్, చీరాలలో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి గంటా సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక చీరాల నియోజకవర్గ పరిసర ప్రాంత యువతీ యువకులు ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన స్కిల్ క్రాఫ్ట్, ఆపెక్స్ సాఫ్ట్వేర్ సొల్యుషన్స్, మరియు ఫ్లిప్‌కార్ట్ కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేశారు. వైఎ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు నాగ వెంకట్ 8555901198ను, ఎం హారిక 7981443777 లను సంప్రదించాలని అన్నారు.

సురక్షలో సత్వరమే ధృవీకరణ పత్రాలు : కరణం

ప్రజాశక్తి-చీరాల

పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కరణం బలరాం

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయంలో జగనన్న సురక్షలో సత్వరమే కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. బుధవారం పట్టణంలోని మునిసిపాలిటీ పరిధిలో హరి ప్రసాద్ నగర్ సచివాలయం 1,2,లో ఉజిలిపేట గ్రామ సచివాలయం పరిధిలో, జరిగిన జగనన్న ఆయా సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే కరణం బలరాం, నియోజవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ మాట్లాడారు. అర్హులకు ధృవీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు, మునిసిపల్ డిఇ ఐసయ్య, కౌన్సిలర్లు బత్తుల అనిల్, కీర్తి వెంకట్రావు, కంపా అరుణ్, మాజీ కౌన్సిలర్ కాగితాల ప్రకాష్, వల్లెపు శ్రీనివాసరావు, కట్టా రాము, కట్టా శాంసన్, గల్ల కొండయ్య చౌదరి, కట్టా కిషోర్, కుంభ కిషోర్, బొల్ల రాంబాబు, శీలం ప్రసన్న, శీలం సరిత, సచివాలయం కన్వీనర్లు, జెఎసి మండల కన్వీనర్లు, వార్డు వాలంటీర్లు, గృహసారథులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యుఎఫ్ నేత బీవీ రావు కుమారుడు మృతి

బెంగళూరు ఆసుపత్రికి అవయవదానం

ప్రజాశక్తి-ఒంగోలు

ఎపిఎస్ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ప్రకాశం రీజియన్ అధ్యక్షుడు బివి రావు, ఐద్వా ఒంగోలు పట్టణ అధ్యక్షురాలు గోవిందమ్మల కుమారుడు బత్తుల క్రాంతికుమార్(వంశీ)(31) బుధవారం మృతిచెందారు. బెంగులూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా పనిచేస్తున్న ఆయన ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఆయనను బెంగళూరులో ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బ్రెయిన్ డెడ్ కావడంతో తల్లిదండ్రులు అవయవదానం చేశారు. క్రాంతికుమార్‌కు భార్య, రెండు నెలల కుమారుడు ఉన్నారు. ఒంగోలులోని జిల్లా పరిషత్ కాలనీలోని వారి ఇంటి వద్ద నుంచి గురువారం ఉదయం 10 గంటలకు అంతిమయాత్ర బయలుదేరుతుందని కుటుంబ సభ్యులు తెలిపారు.

బత్తుల క్రాంతికుమార్(వంశీ)

క్రాంతికుమార్ మృతి పట్ల సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి కొండారెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చీకటి శ్రీనివాసరావు, సిపిఎం ఒంగోలు నగర కార్యదర్శి జి రమేష్ సంతాపం తెలిపారు.

మత్స్యకారుల ఆర్ధికాభివృద్ధికి 'స్ఫూర్తి'

ప్రజాశక్తి-నిజాంపట్నం

మాత్యకారుల కుటుంబాల ఆర్ధికాభివృద్ధికి స్ఫూర్తి పథకం తోడ్పడుతుందని సూక్ష్మ స్థూల మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కెఎల్ఎస్ రెడ్డి తెలియచేశారు. బుధవారం స్థానిక ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన స్ఫూర్తి లబ్ధిదారుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్యకారులు ఈ పథకాన్ని ఉపయోగించుకొని ఎండు చేపలను మరింత నాణ్యమైన పద్ధతిలో ఎగుమతి చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. సెర్ప్ జీవనోపాదుల డైరెక్టర్ సరళ మాట్లాడుతూ మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగడానికి స్ఫూర్తి పథకం ఎంతగానో తోడ్పడుతుందని వారు తెలియజేశారు. ఈ సమావేశానికి మత్యకార జాయింట్ డైరెక్టర్ సురేష్, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బి అర్జునరావు, తహశీల్ధార్ నెహ్రూబాబు, ఎంపిడిఒ యన్.నాగలక్ష్మి డిపిఎం లక్ష్మణచారి, ఏరియా కోఆర్డినేటర్ రమాదేవి, డిఆర్‌డిఎ సిబ్బంది లబ్దిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు విస్తృత చర్యలు

ప్రజాశక్తి-పంగులూరు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం చేసేందుకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు పంగులూరు మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కుక్కపల్లి ఏడుకొండలు తెలిపారు. బుధవారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ, 29వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పాదయాత్ర తిమ్మనపాలెం వద్ద అద్దంకిలోకి అడుగుపెడుతోందని, అక్కడ నుంచి నియోజకవర్గం దాటి వెళ్లే వరకు పాదయాత్ర విజయవంతం చేసేందుకు విశేషమైన కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజలంతా పాదయాత్రలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

హౌస్‌హోల్డ్ ఈకేవైసీలో 98 శాతం పూర్తి

జిల్లాలో ప్రథమ స్థానం

సర్టిఫికేట్లు ఇస్తున్న సర్పంచ్ కొడాలి

ప్రజాశక్తి-కారంచేడు

బాపట్ల జిల్లా కారంచేడు మండలం కొడవలివారిపాలెం సచివాలయంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో 98 శాతం హౌస్ హెూల్డ్ ఈకేవైసీ పూర్తి చేసి జిల్లాలోని మొదటి స్థానం నిలిచింది. మండలంలోని కారంచేడు-3 సచివాలయం, కొడవలివారిపాలెం సచివాలయం పరిధిలో బుధవారం నాడు జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంచేడు-3 సచివాలయంలో అర్జీదారులకు 11రకాల సర్టిఫికెట్‌లు ఉచితంగా అందించారు. అలాగే కొడవలి వారి పాలెం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో 1880 మంది అర్జీదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేశారు. హౌస్ హెూల్డ్ ఈకేవైసీలు 98 శాతం పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కారంచేడు మండల స్పెషల్ ఆఫీసర్ రామారావు, ఎంపీడీవో విజయలక్ష్మి, మరియు డిప్యూటీ తహాశీల్దారు సుశీల, కారంచేడు జగనన్న సురక్ష మండలం కన్వీనర్ యార్లగడ్డ శ్రీకాంత్‌బాబు, కారంచేడు పంచాయతీ కార్యదర్శి ఆంజయ్య పాల్గొనగా కొడవలివారిపాలెం సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో తహాశీల్దారు ఎస్ వెంకటరత్నం, ఈఓఆర్డి ఆర్ రమేష్‌బాబు, కొడవలివారిపాలెం సర్పంచి కొడాలి మోహనకృష్ణ, కేశవరప్పాడు గ్రామ సర్పంచి వెలుగు ధనలక్ష్మి, చీరాల కార్మిక శాఖ అధికారి రామకృష్ణ, కొడవలివారిపాలెం పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, వీఆర్వో రామారావు, నాయకులు వెలుగు బ్రహ్మయ్య తదితర అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామ, వార్డు వాలంటీర్స్, సొసైటీ ప్రెసిడెంట్ పులి గంగరాజు, పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో మారణహోమాన్ని ఆపాలి

పలు చోట్ల నిరసనలు

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

మణిపూర్‌లో మారణ హోమాన్ని ఆపాలని కోరుతూ సిఐటియు ఆధ్వ ర్యంలో ప్రజాసంఘాలు నాయకులు బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బండా నర్సింహులు మాట్లాడుతూ మణిపూర్‌లో మహిళలపై అత్యాచారాలు, హత్యలను వెంటనే అరికట్టాలన్నారు. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసిన దుండ´గులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు నివసించే ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను కాజేసేందుకు కార్పొరేట్ శక్తులు, మతోన్మాదులు కలిసి గిరిజనులను వారి నివాసప్రాంతాలకు దూరం చేసే చర్యలకు పాల్పడు తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి రాజీనామా చేయాలన్నారు. మణిపూర్ వెంటనే శాంతిని నెలకొల్పాలని ,అల్లర్లపై సుప్రీంకోర్టు జడ్జి చేత విచారణ జరపాలని ఆయన

గిద్దలూరులో నిరసన తెలుపుతున్న ప్రజాసంఘాల నాయకులు

డిమాండ్ చేశారు. మతోన్మాదం రెచ్చగొట్టే ఆర్‌ఎస్‌ఎస్ ఆగడాలు ఆపాల న్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వం అల్లలకు బాధ్యత వహించి అక్కడి ప్రజల కు రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి. పద్మావతి,డి.థామస్, సింగరయ్య ,సాయిలక్ష్మి ,ఎ.కుమారి, ఎన్. లక్ష్మీదేవి , నరసమ్మ , మునెమ్మ పాల్గొన్నారు. **కంభం రూరల్ :** మణిపూర్‌లో మహిళలపై అమానుష అత్యాచారాలకు,హింసా కాండకు పాల్పడుతున్న నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మణిపూర్‌లో మారణహోమాన్ని ఖండిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కందులాపురం సెంటర్‌లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆర్‌ఎస్‌ఎస్, బిజెపి మత ఉన్మాదాన్ని రెచ్చగొట్టడంతో అమానుష అకత్యాలకు దారి తీసిందన్నారు. మహిళలను వివస్త్రలను చేసి నగ్నంగా కిలోమీటర్లు నడిపించి సభ్యసమాజం తలదించుకునేలా

హనుమంతునిపాడులో నిరసన తెలుపుతున్న నాయకులు

చేశారన్నారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పాలని, అత్యాచారాలకు, హింసాత్మక ఘటనలకు బాధ్యత వహించి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి టి.దానం, ఆవాజ్ కమిటీ జిల్లా కార్యదర్శి ఎంఎస్.బేగ్, భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు మహబూబ్ బాషా, రైతు సంఘం నాయకులు గాలయ్య, రిక్షా సంఘం నాయకులు పెద్దరంగయ్య, బాల రంగయ్య, సుబ్బరాయుడు, కంభం పట్టణ ఆవాజ్ కమిటీ నాయకుడు అస్లాం బేగ్ పాల్గొన్నారు.**సిఎస్‌పురం :** మణిపూర్‌లో మహిళలపై అత్యాచారాలు, హత్యలకు పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ మండల కార్యదర్శి బిజె.రత్నం డిమాండ్ చేశారు. మణిపూర్ మారనకాండకు ఖండిస్తూ మండల పరిధిలోని ఉప్పలపాడులో కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రత్నం మాట్లాడుతూ మనదేశంలో స్త్రీని భారతమాతగా పూజించే సంస్కృతి ఉందన్నారు. ఈ నేపథ్యంలో బిజెపి పాలనపై స్త్రీల పై జరుగుతున్న అత్యాచారాలు సిగ్గుచేటన్నారు.

కంభంలో కొవ్వొత్తులతో ప్రదర్శన

భోజనాన్ని పరిశీలిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ

పాఠశాలలో బూచేపల్లి తనిఖీ

చీమకుర్తి : స్థానిక ఎస్‌టి గురుకుల పాఠశాలను జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డెన్ అందుబాటులో ఉండరని,మెనూ పాటించరని,నీళ్ళ సాంబారు పోస్తారని,అరటి పండ్లు కూడా ఇవ్వరని ఫిర్యాదు చేశారు.సైన్స్ ఉపాధ్యాయుడు పాఠాలు సరిగా చెప్పడం లేదని తెలిపారు. అనంతరం వెంకాయమ్మ వంట గదిని పరిశీలించి అన్నం సక్రమంగా ఉడకకపోడం ,వార్డన్ లేకపోవడం గుర్తించారు. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్, రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డితో ఫోనులో మాట్లాడారు. హాస్టల్‌లోని సమస్యల గురించి వారికి వివరించారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ పాఠశాలకు వెళ్లి పరిశీలించాలని ఎస్‌టి వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి జవహర్ పాల్గొన్నారు.

జన సంద్రమైన ఒంగోలు

- వర్షంలో తడుస్తూ ముందుకు సాగిన లోకేష్
- ఒంగోలు నగరంలో పాదయాత్ర విజయవంతం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతమైంది. బుధవారం ఒంగోలు జన సంద్రమైంది. వర్షాన్ని సైతం లెక్క చేయకుండా యువగళం పాదయాత్ర కొనసాగింది. వర్షంలో తడుస్తూ నారా లోకేష్ పాదయాత్ర సాగించారు. స్థానిక విరాట్ నగర్ క్యాంప్ సైట్ నుంచి యువగళం పాదయాత్ర ప్రారంభమైంది. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు లోకేష్‌కి భారీ గజమాలలతో స్వాగతం పలికారు. తీన్ మార్ డ్యాన్స్‌లు, యువత కేరింతలు, కేరళ బ్యాండ్, విద్యార్థుల నృత్యాలతో పాదయాత్ర ముందుకు సాగింది. జోరు వానను సైతం లెక్క చెయ్యకుండా రోడ్లపైకి భారీగా మహిళలు తరలివచ్చారు. యువత, వద్ధులతో రహదారులన్ని జనమయంగా మారాయి. వివిధ వర్గాల ప్రజలను నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించి వారితో ఫోటోలు దిగి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు. లోకేష్‌తో సెల్ఫీలు దిగేందుకు మహిళలు, యువతులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పోటీ పడ్డారు.

లోకేష్‌తో కలిసి పాదయాత్ర చేస్తున్న దామచర్ల కుమార్తెలు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

లోకేష్‌తో కరచాలానికి పోటీ పడుతున్న మహిళలు

లోకేష్ ను కలిసిన విరాట్ నగర్ ప్రజలు

ఒంగోలు విరాట్ నగర్ ప్రజలు లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. తమ ప్రాంతంలో తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నామని, పలుమార్లు నగరపాలక´సంస్థ అధికారులకు విన్నవించుకున్నా ప్రయోజనం లేదన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి పన్నుల బాదుడుపై ఉన్న శ్రద్ధ ప్రజలకు గుక్కెడు నీళ్లివ్వడంపై లేదని విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వంలో ఒంగోలు నగరంలో నీటి కొరత తీర్చే కొత్త తాగునీటి పథకానికి రూ.173కోట్ల మంజూరు చేస్తే, సైకో ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు నిలిపివేసిందన్నారు. టిడిపి మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ పథకాన్ని పూర్తిచేసి ఇంటింటికీ తాగునీటి కుళాయి అందిస్తామన్నారు. నగరంలో రోడ్లు, డ్రైనేజి ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

లోకేష్‌తో మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

లోకేష్‌కు గజమాలతో సత్కారం

లోకేష్‌కు పలు వినతులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను పలు వర్గాల వారు కలిసి వినతిపత్రాలు అందజేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. నారా లోకేష్ స్పందిస్తూ.. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అడ్డగోలు పన్నుల విధానాన్ని సమీక్షించి భారాన్ని తగ్గిస్తామని పట్టణాల్లో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు

లోకేష్ ను కలిసిన విశ్వబ్రాహ్మణులు

విశ్వ బ్రాహ్మణులులోకేష్‌ను కలిసి అర్జీ ఇచ్చారు. .50సంవత్సరాలు నిండిన విశ్వబ్రాహ్మణులకు పెన్షన్లు మంజూరు చేయాలని, జీవో 272 ప్రకారం తెచ్చి దొంగ బంగారం పేరుతో తమపై పోలీసులు దాడులు చేస్తు న్నారన్నారు. విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులు, కార్పెంటర్లకు సబ్సిడీ లోన్లు ఇప్పించాలన్నారు. స్వర్ణకార, కార్పెంటర్ లకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ టిడిపి అధికారంలోకి వచ్చాక విశ్వబ్రాహ్మణులపై దాడులు అరికడతామని, జీవో 272ను సవరించి స్వర్ణకారులపై వేధింపులు నిరోధి స్తామన్నారు. స్వర్ణకారులు, కార్పెంటర్లను కార్పొరేషన్ పరిధిలోకి తెచ్చి ఆర్థిక తోడ్పాటునందిస్తామన్నారు.

లోకేష్ ను కలిసిన న్యాయవాదులు

న్యాయవాదులులోకేష్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. న్యాయవాదులకు అడ్వొకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్ కావాలని, జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10వేలు స్టైఫండ్ ఇవాలలన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ టిడిపి అధికారంలోకి వచ్చాక న్యాయవాదులు, న్యాయ మూర్తుల రక్షణకు చర్యలు తీసుకుంటామన్నారు.

లోకేష్‌ను కలిసిన ఆర్యవైశ్యులు

ఆర్యవైశ్య సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. కేంద్రం తెచ్చిన ఈబీసీ చట్టంలో ఆర్యవైశ్యులకు 5 శాతం రిజర్వేషన్ కల్పిం చాలన్నారు. వ్యాపారస్తులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నారా లోకేష్ స్పందిస్తూ జగన్ అండో కో జె-ట్యాక్స్ విధానాల కారణంగా ఆర్యవైశ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్యవైశ్యులు స్వేచ్చగా వ్యాపారాలు చేసుకునే అవకాశం కల్పిస్తామని, అనవసరమైన పన్నుల భారాన్ని తగ్గించి వ్యాపారులను ప్రోత్సహిస్తామన్నారు.

సేవలు అందించేందుకే జగనన్న సురక్ష

ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలోని 37వ డివిజన్, ఒంగోలు మండలం వలేటివారిపాలెం గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం బాలినేని మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 11 రకాల ధ్రువపత్రాలు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో ధ్రువపత్రాలు కోసం ప్రజలు ఎంతో ఇబ్బందులు పడేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. వాలంటీర్లే నేరుగా ప్రజల వద్దకు వచ్చి వారికి కావాల్సిన పత్రాలు అందజేస్తున్నట్లు

సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

తెలిపారు. త్వరలో ప్రజలందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు కట్టించే కార్యక్రమం కూడా ముఖ్యమంత్రి చేతులు మీదుగా నిర్వహిస్తామని తెలిపారు. ఒంగోలు నగరంలో ఎన్నో దశాబ్దాలుగా నెలకొని ఉన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు, ఒంగోలు నగర అభివృద్ధికి కట్టుబడి తాము ఉన్నామని తెలిపారు. అందుకోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడి రూ.370 కోట్ల నిధులు కూడా తీసుకు వచ్చానని చెప్పారు. త్వరలో ఆపనులు కూడా ప్రారంభిస్తామన్నారు. ఇతర పార్టీ నాయకులు వాలంటీర్లపై నిందలు వేశారని, అది మంచి పద్ధతి కాదని ఆయన ఖండించారు. త్వరలోనే డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమం ప్రారంభించి ప్రజల సమస్యలు త్వరగా తీర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు, 37వ డివిజన్ కార్పొరేటర్ చెన్నుపాటి వేణుగోపాల్, వైసిపి నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా సమతానగర్, పీర్లమాన్యం, ఇందిరానగర్, పేర్నమిట్ట, శాంతినగర్ సచివాలయాల పరిధిలోనూ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నగర మేయర్ గంగాడ సుజాత ,స్థానిక కార్పొరేటర్లు కత్తినేని వెంకట మహాలక్ష్మమ్మ, తేళ్ల చంద్రశేఖర్, నూకతోటి మస్తానమ్మ, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న జేసీ

భూములను పరిశీలించి జేసీ

యర్రగొండపాలెం : మధ్య ఆదాయ సమూహం (ఎంఐజి) ఇళ్ల స్థలాల లే అవుట్‌ను వెంటనే సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు తెలిపారు. యర్రగొండపాలెం పట్టణ సమీపంలోని గోళ్లవిడిపి గ్రామ సర్వే నెంబర్ 346, 349లోని 20.27 ఎకరాల భూమిని బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన నాలుగు వైపులు గల హద్దులను పరిశీలించారు. ఆ స్థల స్వభావాన్ని, ప్రభుత్వ మార్కెట్ విలువను అడిగి తెలుసుకున్నారు. వెంటనే లే అవుట్‌ను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, యర్రగొండపాలెం తహశీల్దారు కె. రవీంద్రారెడి, డిప్యూటీ సర్వేయర్ సైదారావు, విఆర్‌ఒ రాంబాబు, విలేజ్ సర్వేయర్ జి. వెంకటేశ్వర్లు, ఎంఐజి ప్లానింగ్ అధికారులుపాల్గొన్నారు.

నారాయణకు ఎమ్మెల్యే నివాళి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్ల గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త ఒడిచర్ల నారాయణ మృతిచెందాడు. ఆయన మృతదేహాన్ని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి బుధవారం సందర్శించిన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. నారాయణ మృతి పార్టీకి తీరని లోటని తెలిపారు. నారాయణకు నివాళులర్పించిన వారిలో కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి కల్లం సుబ్బమ్మ, నాయకులు దిబ్బారెడ్డి, తిరుపతిరెడ్డి, పొనుగోటి అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

బీసీ సదస్సును జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-పొన్నలూరు

ఒంగోలులో గురువారం నిర్వహిస్తున్న బీసీ సదస్సును జయప్రదం చేయాలని ఒంగోలు పార్లమెంట్ బీసీ అధ్యక్షుడు నందికనుమ బ్రహ్మయ్య తెలిపారు. బీసీ సంఘాల అధ్యక్షులతో కలిసి బుధవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మయ్య మాట్లాడుతూ టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ చెప్పటిన యువగళం పాదయాత్రలో భాగంగా ఒంగోలులో (వెనుకబడిన కులాల సమ్మేళనం) బీసీ కులాల ఆత్మీయ సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో ఆరు మండలాల బీసీ సంఘాల అధ్యక్షులు కుర్రా మాల్యాద్రి, మోరుబోయిన మాల్యాద్రి, రామనబోయిన తిరుపాలు, కల్లగుంట రామారావు, గెత్తేబోయిన మల్లికార్జున, వెంకటేశ్వర్లు, ముచ్చు మాల్యాద్రి, ముచ్చు అదెయ్య, కల్లగుంట రమేష్, మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు. **కొండపి :** ఒంగోలులో నేడు నిర్వహిస్తున్న బీసీ సదస్సును జయప్రదం చేయాలని కొండపి బీసీ సంఘం అధ్యక్షుడు మార్తూరి వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా ఒంగోలులో బీసీల ఆత్మీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ నాయకులుపాల్గొన్నారు.

నర్సరీల్లో తనిఖీ

పెద్దదోర్నాల : మండల పరిధిలోని నల్లగుంట గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా రైతులకు పంపిణీ చేసిన పరికరాలను యర్రగొండపాలెం ఉద్యాన శాఖాధికారి ఆదిరెడ్డి బుధవారం తనిఖీ చేశారు. అనంతరం యడవల్లి గ్రామంలో షేర్ నెట్ నర్సరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ యజమానులు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. నోటీసులు జారీ చేశారు. రైతులు కూడా మిరప నారు కొనేటప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉద్యాన శాఖాధికారులు పాల్గొన్నారు.

ఆర్అండ్ఆర్ నిధులు విడుదల చేయాలి

నిర్వాసితుల సంఘం కార్యదర్శి గాలి వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-పెద్దారవీడు

వెలిగొండ నిర్వాసితులకు ఆర్ అండ్ఆర్ ప్యాకేజీ నిధులు రూ.1200 కోట్లు విడుదల చేయాలని నిర్వాసితుల సంఘం కార్యదర్శి గాలి వెంకటరామిరెడ్డి కోరారు. మండల పరిధిలోని సుంకేసుల గ్రామంలోని రామాలయం వద్ద బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చదువుకున్న విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. 2019 ఆగస్టు నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను అక్టోబర్ 2023 అర్హుల జాబితాలో చేర్చాలన్నారు. గొట్టి పడియ, అక్కచెరువు, గుండం చర్ల, కటంరాజు తాండా వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలన్నారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 31న మార్కాపురం ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ధర్నాలో కాంగ్రెస్, సిపిఎం , సిపిఐ, జనసేన, లోక్‌సత్తా, టిడిపి, ఎంపిజె నాయకులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బండారు రాజేష్, గ్రామ నాయకులు ఆవుల నాగిరెడ్డి, ఏరువ సహదేవుడు, అక్కిరెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గాలి వెంకట రామిరెడ్డి

రైతులకు ఇబ్బంది కలిగించొద్దు

విద్యుత్‌శాఖ ఎస్ఇ సత్యనారాయణ

ప్రజాశక్తి-మార్కాపురం

వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు త్వరితగతిన పూర్తి చేయాలని, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ల స్థానంలోనూ నూతన ట్రాన్స్‌ఫార్మర్ త్వరగా ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఇ సత్యనారాయణ ఆదేశించారు. స్థానిక విద్యుత్ కార్యాలయంలో మార్కాపురం డివిజన్‌లోని విద్యుత్ అధికారులు, సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించిన చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. సకాలంలో రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. వ్యవసాయ సీజన్ ప్రారంభమైందన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు విషయంలో జాప్యం జరిగిందంటే రైతు పంటను కోల్పోయే ప్రమాదం ఉందనే విషయాన్ని గ్రహించాలని కోరారు. డివిజన్‌లో విద్యుత్ బకాయిలు పేరుకుపోతున్నాయని వాపోయారు. నూరు శాతం వసూళ్లకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో విద్యుద్దీకరణ పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో మార్కాపురం ఇఇ నాగేశ్వరరావు, డిఇఇ సియానాయక్, ఎడిఇలు, ఎఇలు, సబ్ ఇంజనీర్లు, లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విద్యుత్ ఎస్ఇ సత్యనారాయణ

పంట నమోదును పారదర్శకంగా చేపట్టాలి

టంగుటూరు : పంట నమోదును పారదర్శకంగా చేపట్టాలని తహశీల్దారు కొల్లిబోయిన సంజీవరావు, ఎఒ స్వర్ణలత సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విఎఎలు, విఆర్‌ఒలతో పంట నమోదు బుధవారం పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023-24 వ్యవసాయ పంట కాలానికి సంబంధించి ఎలాంటి తప్పులు లేకుండా పంట నమోదును చేపట్టాలన్నారు. గ్రామాలలో రైతులు ఏ సర్వే నెంబరులో ఏ పంటలు సాగు చేశారో క్షేత్రస్థాయిలో పరిశీలించి సర్వే నెంబర్, గుర్తింపు ఆధారంగా నమోదు చేయాలన్నారు. కౌలు రైతులు సాగుచేసిన పంటలను కూడా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఒ శ్రీవాణి, గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

తాగునీటి స్టోరేజీ ట్యాంకులకు నీటి పంపింగ్

ప్రజాశక్తి- దొనకొండ

గ్రామాల్లోని ప్రజల దాహార్తి తీర్చేందుకు మండల పరిధిలోని చందవరం గ్రామ సమీపంలో నిర్మించిన చందవరం-1, చందవరం-2 మంచినీటి స్టోరేజీ ట్యాంకులకు సాగర్ జలాలను పంపింగ్ చేస్తున్నారు. ఇటీవల స్టోరేజీ ట్యాంకులు అడుగంటడంతో అధికారులు గ్రామాలకు మంచినీటి సరఫరా నిలిపివేశారు. ప్రభుత్వం ప్రజల దాహార్తిని తీర్చేందుకు రెండు రోజుల క్రితం సాగర్ కెనాల్‌కు జలాలను విడుదల చేసింది. చందవరం గ్రామ సమీపంలోని సాగర్ కెనాల్‌లో బుధవారం ఐదు అడుగుల మేర నీరు ప్రవహిస్తోంది. అధికారులు మోటార్ల ద్వారా స్టోరేజీలకు నీటిని పంపింగ్ చేస్తున్నారు. సాగర్ కెనాల్‌లో నీరు నిలిచేలోపు స్టోరేజీ ట్యాంకులను సాగర్ సాగర్ జలాలను సాధ్యమైనంత వరకూ నింపి గ్రామాల్లోని ప్రజలకు మంచినీటి ఇబ్బందులు లేకుండా నీటి సరఫరా జరిగేలా చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. దర్శి ఆర్‌డబ్ల్యుఎస్ డిఇ బి.రంగారావు, ఎఇలు రామాంజనేయులు, శ్రీకాంత్ పర్యవేక్షణలో కాంట్రాక్ట్ సిబ్బంది స్టోరేజీ ట్యాంకులకు నీటి పంపింగ్ చేస్తున్నారు.

నీటి పంపింగ్‌ను పరిశీలిస్తున్న అధికారులు

ఎన్‌ఎల్ టిఎస్‌లో పేస్ విద్యార్థుల ప్రతిభ

టంగుటూరు : నేషనల్ లెవెల్ టెక్నికల్ సిమ్ ఫోసియట్ (ఎన్‌ఎల్‌టిఎస్)లో తమ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు పేస్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. ఈనెల 15న నిర్వహించిన ఎన్‌ఎల్‌టిఎస్ క్విజ్ పోటీలలో సివిల్ విభాగం చివరి సంవత్సరం చదువుతున్న ప్రసన్నకుమార్, గురుభార్గవ్, రాహుల్ కుమార్, పవన్ కుమార్ ప్రథమ స్థానం, సాయిశివాని, నాగూర్ బీ,. అమూల్య, పి.వర్షిత తతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ప్రతిభ కనపరిచిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జివికె. మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ ఎఫైర్స్ వీరాంజ నేయులు, ఎఒ రమణబాబు, సివిల్ విభాగాధిపతి గణేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

సిఎస్‌పురం : ఉపాధ్యాయులు అధునాతన పద్ధతుల్లో బోధించడం ద్వారా విద్యార్థులు చదువులో చక్కగా రాణిస్తారని ఎంఇఒ జె.ప్రసాదరావు తెలిపారు. మండల పరిధిలోని ఉప్పలపాడు పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డిజిటల్ తరగతి గదిని పరిశీలించారు. విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించి సంతప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ నాయబ్‌రసూల్, ఉపాధ్యాయులు ఎల్.ఆంతోని, ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

మాటలకే 'భేటీ పడావో.., భేటీ బచావో'

- ఐద్వా మండల అధ్యక్షురాలు బంకా పద్మ
- మణిపూర్ ఘటనకు నిరసనగా ప్రజా సంఘాల ఐక్యవేధిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన

కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న ప్రజాసంఘాలు, ఐక్యవేదిక బృందం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

మణిపూర్‌లో ఆదివాసీ మహిళలను నగ్నంగా ఊరేగించి, సామూహిక అత్యాచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మహిళా సంఘం సంతనూతలపాడు మండల అధ్యక్షురాలు బంకా పద్మ డిమాండ్ చేశారు. సంతనూతలపాడు మండలం ముంగమూరు గ్రామంలో మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండను, మారణహోమం ఆపి శాంతి నెలకొల్పాలని ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా బంకా పద్మ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఉన్న ఖనిజ సంపదను లాక్కునేందుకు కార్పొరేట్ శక్తులు, మనువాదులు కలిసి గిరిజనులను, వారి నివాసాలైన కొండ ప్రాంతం నుండి తరిమేసేందుకు రెండు తెగల మధ్య చిచ్చు పెట్టి మంటరాజేసి రాష్ట్ర, కేంద్ర బి.జె.పి ప్రభుత్వాలు చలి కాచుకుంటున్నాయని విమర్శించారు. ఎన్ని చట్టాలు తెచ్చినా ప్రభుత్వాలకు చిత్తశుద్ధిలేని కారణంగా ప్రతి రోజూ ప్రతి నిమిషం చిన్న పిల్లలు నుండి ముసలి వాళ్ళు వరకు లైంగికంగా అత్యాచారాలకు, హత్యలకు గురవుతున్నారన్నారు. మాటలకే భేటీ పడావో, భేటీ బచావో అని చెపుతూ భేటీలను నగ్నంగా ఊరేగించి, సామూహిక హత్యాచారాలు చేస్తున్నా కళ్లప్పగించి చూస్తున్నారని విమర్శించారు. సిఐటియు మండల కార్యదర్శి షేక్ మస్తాన్ మాట్లాడుతూ ఇటువంటి దమకాండను భారతదేశ చరిత్రలో ఎన్నడూ చూడలేదన్నారు. ఈ ఘటనలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనకు భాద్యత వహిస్తూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి, దేశ ప్రధానమంత్రి రాజీనామా చేయాలని కోరారు. నిరసన కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు షేక్ నాగూర్ బిఎ.రమణమ్మ, ఎ.బసవమ్మ, షేక్.సుజాత, బి.ఆదిలక్ష్మి, రైతుసంఘం జిల్లా నాయకులు అబ్బూరి.వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు బి.సుబ్బారావు, టి.రాము, కె.నరసింహారావు, సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాధ్యులు బి.కోటిరెడ్డి, యం.శ్రీను, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ఎయిర్‌ఫోర్స్ అధికారులు, సిబ్బంది

ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకొని బాపట్ల సూర్యలంకలో ఎయిర్ ఫోర్స్ అధికారులు బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపట్ల సూర్యలంక మెరైన్ సిఐ సుబ్బారావు హాజరయ్యారు. సిఐ సుబ్బారావు మాట్లాడుతూ దేశ రక్షణలో ప్రాణం త్యాగం చేసిన వీరులు ఎప్పుడు ప్రజల మనసుల్లో నిలిచి ఉంటారని అన్నారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన మన ప్రాంతానికి చెందిన హాజీ భాషను జ్ఞాపకం చేసుకున్నారు. దేశ పరిరక్షణలో ప్రతి పౌరుడు అంకితభావంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎయిర్‌ఫోర్స్ సూర్యలంక అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పాలేటి

ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి వేటపాలెం

వేటపాలెంలోని అందే శ్రీనివాసరావు నివాసం వద్ద మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు బుధవారం తన అనుచరులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని కోరారు. పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ మీరు శాసన సభ్యుడిగా చేసిన సమయంలోనే వేటపాలెం అన్నీ విధాలుగా అభివృద్ధి చెందిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో తామంతా మీ వెంటే నడుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ షమీం, షేక్ నూరుల్లా, గవిని శ్రీను, పి వెంకటేశ్వర్లు ,ఏ రమేష్ పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి - కర్లపాలెం

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని కర్లపాలెం తహశీల్దార్ కేశవ నారాయణ అన్నారు. బుధవారం కర్లపాలెం మండలం స్టానిక మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యములో బాపట్ల జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ రంజిత్‌భాష ఆశయంలో భాగముగా పి.డి.డి ఆర్.డి.ఎ బి.అర్జున్‌రావు ఆదేశాలమేరకకు మహిళా సంఘాలకకు గ్రీన్ బాపట్ల కార్యక్రమములో 2 లక్షల మొక్కల నాటటంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాష తలపెట్టిన గ్రీన్ బాపట్ల కార్యక్రమం గొప్ప హరిత బాపట్లకు దారి తీస్తుందని, ప్రతి గ్రామంలో మొక్కలు నాటి హరిత బాపట్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ప్రకృతిని, పర్యావరణ పరిరక్షణను భాద్యతగా తీసుకొని స్వచ్ఛ ఆంధ్రాలో స్వచ్ఛ బాపట్లగా గుర్తింపు తేవాలనే కలక్టర్ ఆశయంలో ప్రతి ఒక్కరు, ముఖ్యంగా మహిళా సంఘాలు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం బాపట్ల డి.పి.ఓ దాసరి రాంబాబు మాట్లాడుతూ బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాష బాపట్లను గ్రీన్ బాపట్లగ తీర్చిదిద్దాలని హరిత బాపట్లగా రాష్ట్రంలో ప్రత్యేక జిల్లాగా గుర్తింపు పొందాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 28న 2 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని తలపెట్టినట్లు, ఇది గొప్ప శుభ సూచకమని వివరించారు. అనంతరం కర్లపాలెం సచివాలయం సిబ్బంది, యం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్, ఐ.సి.డి.ఎస్ శాఖల సమన్వయంతో గ్రీన్ బాపట్లపై అవగాహన ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎ.పి.ఎం శ్రీనివాసులురెడ్డి, కర్లపాలెం కార్యదర్శి మోడి శ్రీనివాసరావు, యం.జి.ఎన్ఆర్.ఈ.జి.ఎస్ ఎ.పి.ఓ సుందరరావు, సి.సిలు ఎస్.పూరఃచంద్రరావు, కే.సశివకోటేస్వరరావు, లక్ష్మిసోమేశ్వరి, అకౌంటెంట్ లక్ష్మి, ఐ.సి.డిఎస్ సూపర్‌వైజర్ మల్లేశ్వరి, విఒఎలు మార్తమ్మ, మంజుల, శివపార్వతి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటడంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేస్తున్న మహిళా సంఘాలు

వేటపాలెం : వేటపాలెం మండల పరిధిలోని దేశాయిపేట గ్రామ పంచాయతీలో బుధవారం బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం గ్రీన్ బాపట్ల (2 లక్షలు మొక్కలు నాటే కార(క్రమం) ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఈఒఆర్‌డి సజ్జా శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి యం.శ్రీనివాసరావు, ఎపిఒ వి.సుధారాణి సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

చందలూరి కవితకు ఉత్తమ బహుమతి

ప్రజాశక్తి-అద్దంకి

చందలూరి నారాయణరావు

విశాఖపట్నంలో సాహితీ స్రవంతి వారు నూనెల శ్రీవాసరావు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర స్థాయిలో వివిధ సామాజిక అంశాలకు సంబంధించి కవితల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సాహితి స్రవంతి బాధ్యులు చందలూరి నారాయణరావు రాసిన చెట్టు కళేబరంపై డబ్బు లుకలుకలు" అనే కవిత ఉత్తమ కవితగా ఎంపికయ్యింది. గతంలో ఆయన రాసిన రెండు కవితా సంకలనాలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చాయి. ఇప్పటి వరకు ఆయన సుమారు 857 కవితలు వివిధ పత్రికల్లో అచ్చు కావడం విశేషం. వచ్చే వారంలో విశాఖపట్నంలో జరిగే సభలో నగదు బహుమతితో పాటు, సత్కారం ఉంటుందు సాహితి స్రవంతి బాధ్యులు రామారావు తెలిపారు. ఈ సందర్భంగా అన్నమనే వెంకటరావు, గాడేపల్లి దివాకర్ దత్తు, ఆర్‌వి రాఘవరావు, డివిఎం సత్యనారాయణ, పి.సి.హెచ్ కోటయ్య, మిట్టా కామేశ్వరశర్మ, ఇలపావులూరి శేషతల్పసాయి, వెలసిరి కపర్ధి పలువురు అభినందించారు.

విగ్రహావిష్కరణ చేస్తున్న డాక్టర్ శాంతకుమారి

సరస్వతీ దేవి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-కొత్తపట్నం

ప్రముఖ ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ సహకారంతో ఒంగోలు శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, కొత్తపట్నం శ్రీవాణీ విద్యానికేతన్ ఆధ్వర్యంలో కొత్తపట్నం పల్లెపాలెం గ్రామంలోని ప్రభుత్వ పాథమిక పాఠశాల నార్త్‌లో సరస్వతీదేవి అమ్మవారి విగ్రహాన్ని డాక్టర్ చాపల శాంతకుమారి బుధవారం ఆవిష్కరించారు. డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఊరిలోని మూడు ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధంగా మూడు శ్రీరామ్ బాల సంస్కార కేంద్రాలను ప్రారంభించామని తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ విశ్వనాథ పల్లి ఆనందరావు విగ్రహ దాతలైన చాపల వినుకొండయ్య, కోటేశ్వరరావు, శ్రీనివాసులు, రేవు కోటేశ్వరమ్మ, సంకే వెంకటేశ్వరమ్మ, వకూళాదేవి, దేవిక, మగతాల సుధాపద్మజను అభినందించారు.

పాఠశాలకు బోధనోపకరణాలు బహూకరణ

కుర్చీలు, బోధనోపకరణాలు అందజేస్తున్న ట్రస్ట్ అధ్యక్షులు

ప్రజాశక్తి-అద్దంకి

పుట్టంరాజు బుల్లెయ్య రామలక్ష్మమ్మల చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి, భార్య శైలజ పుట్టినరోజు సందర్భంగా వారి సౌజన్యముతో, పట్టణంలోని లక్కరాజు రామయ్య ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలకు రూ.5వేలు విలువ కలిగిన 10 కుర్చీలు, బోధనోపకరణాలు బహూకరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, పట్టణంలో లక్కరాజు రామయ్య ఎయిడెడ్ పాఠశాల ఎంతో చరిత్ర, పేరు ప్రఖ్యాతుల కలిగినదని, బండారు రామారావు, ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు డాక్టర్ విజయరాఘవరావు లాంటి ప్రముఖులు ఈ పాఠశాలలోనే చదివారు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం, దాతను రోటరీ సభ్యులు, పాఠశాల యాజమాన్యం వారు ఘనంగా సత్కరించారు. కార్యక్రమములో రోటరీ ప్రెసిడెంట్ చిన్ని మురళీకృష్ణ, సెక్రటరీ చప్పిడి వీరయ్య, ట్రెజరర్ కొల్లా భువనేశ్వరి, అసిస్టెంట్ గవర్నర్ అద్దంకి లేవిప్రసాద్, తమ్మన శ్రీనివాసరావు, సంకా బాబు, చుండూరి మురళీసుధాకరరావు, స్కూల్ హెచ్.ఎం వి.వెంకటేశ్వర్లు, కరస్పాండెంట్ లక్కరాజు లక్ష్మీ దేవి, లక్కరాజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి రాష్ట్ర బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శిగా కొక్కిలిగడ్డ

ప్రజాశక్తి- రేపల్లె

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బిసి సెల్ కమిటీలో కార్య నిర్వాహక కార్యదర్శిగా రేపల్లెకు చెందిన కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావును నియమిస్తూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు లంకెవానిదిబ్బ గ్రామ సర్పంచ్‌గా 15 సంవత్సరాలు, రేపల్లె మండల టిడిపి అధ్యక్షునిగా 10 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. పార్టీకి అంకితభావంతో పని చేస్తున్న వ్యక్తికి ఈ పదవి రావడంతో నియోజకవర్గంలో కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. రేపల్లె ఎమ్మెల్యే అనగానే సత్యప్రసాద్ చొరవతో ఈ పదవి దక్కటంతో కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్న సురక్షను వినియోగించుకోండి

ప్రజాశక్తి - రేపల్లె

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ మల్లికార్జునరావు చెప్పారు. బుధవారం మండలంలోని వడ్డీవారిపాలెం గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 600 మంది ప్రజలకు ఉచితంగా వివిధ రకాల ధృవీకరణ పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న వైసిపి రూరల్ కన్వీనర్ గాదె వెంకయ్యబాబు మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి సమస్యలున్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎక్కువ రోజులు పట్టే సర్టిఫికేట్లను కూడా వెంటనే ఉచితంగా అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, నిర్ణయించిన తేదీలో అధికారుల సమక్షంలో అర్హత కలిగిన వారికి పత్రాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా జనన, మరణ, కుల ధృవీకరణ, ఆదాయ ధృవీకరణ వంటి తదితర 11 రకాల సేవలను ఎటువంటి రుసుమూ లేకుండా ఉచితంగా అందజేస్తున్నారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వడ్డీ సునీత ఈవోపీఆ మల్లికార్జునరావు మహిళా పోలీసులు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

'గడపగడపకూ' కార్యక్రమంలో

ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు నిరసన సెగ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరులో ఎమ్మెల్యే సుధాకర్‌బాబు బుధవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారపార్టీ నాయకుల నుంచే ఎమ్మెల్యేకు నిరసన సెగ తగిలింది. పలువురు సీనియర్ నాయకులు ఎమ్మెల్యే కార్యక్రమాన్ని బహిష్కరించారు. మహిళా కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులు, పార్టీ జెండాలను చేతపట్టి వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. వైసిపి నాయకులు మద్దిసాని నాగేశ్వరరావు, ఇమ్మిశెట్టి బాలకృష్ణ, సందిపోగు అనురాధయ్య తదితరులు మాట్లాడుతూ ఒంటెద్దు పోకడగా ఎమ్మెల్యే వ్యవహరించడం సరికాదన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వైసిపి నాయకులు

చౌకబారు విమర్శలు మానుకోకపోతే

ప్రజలే తగిన బుద్ధి చెబుతారు: టిడిపి

ప్రజాశక్తి-చీమకుర్తి

సంతనూతలపాడు ఎమ్మెల్యే టిజెఆర్. సుధాకరబాబు టిడిపిపై చౌకబారు విమర్శలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు మన్నం ప్రసాద్, మండల అధ్యక్షులు గొట్టిపాటి రాఘవ రావు, పట్టణ అధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నారా లోకేష్ పర్యటన సందర్భంగా బహిరంగ సభలో చేసిన విమర్శలకు జవాబు చెప్పలేక వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదన్నారు. గ్రానైట్ క్వారీల లైసెన్సులు రెన్యూవల్ చేయకుండా ప్రభుత్వ పెద్దలు, వైసిపి నాయకులు వాటాలు అడుగుతున్న సంగతి, యజమానులను వేధిస్తున్న సంగతి నిజమా? కాదా? సమాధానం చెప్పాలన్నారు. ఎమ్మెల్యే సుధాకరబాబు అవినీతి నియోజకవర్గంలో ఎవరిని అడిగినా చెప్తారన్నారు. ఆయన అవినీతి విషయం వైసిపి నాయకులే బహిరంగంగా విమర్శించడం నిజం కాదా? అని పేర్కొన్నారు.

త్వరలో వైద్య విద్యార్థులతో సమావేశం

కళాశాల ప్రిన్సిపల్‌తో బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రభుత్వ వైద్యకళాశాల విద్యార్థులు, డాక్టర్లు సిబ్బందితో త్వరలో సమావేశం అవుతానని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు తెలి పారు. ప్రిన్సిపాల్‌గా బాధ్య తలు చెప్పటిన తర్వాత మొదటిసారి డాక్టర్ సుధాకర్‌బాబు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని మర్యాదూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కళాశాల గురించి ఎమ్మెల్యే వాకబు చేశారు. త్వరలో విద్యార్థులతో పాటు సిబ్బందితో మాట్లాడి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ బాబు తెలిపారు. ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిని కలిసిన వారిలో డాక్టర్ తిరుమలరావు, డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి వున్నారు.

బాలినేనితో ప్రిన్సిపల్ సుధాకర్‌బాబు

విద్యార్థికి పారితోషికం

కళాశాల 2019 బ్యాచ్ విద్యార్థి అభిజిత్‌కి కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల్లో పరిశోధన కోసం 10 వేల రూపాయల పారితోషికం అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు తెలిపారు.

ఆక్రమణల చెరలో కుందేరు డ్రైన్

- కోట్ల విలువైన ప్రభుత్వ భూముల ఆక్రమణ - చోద్యం చూస్తున్న అధికారులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని బాపట్ల నుంచి చినగంజాం వరకు తీరప్రాంత మురుగును సముద్రంలోకి తరలించడంలో సుదీర్ఘ చరిత్ర ఉన్న కుందేరు డ్రైన్ రెండు వైపులా ఆక్రమణకు గురైంది. గత కొన్ని సంవత్సరాలుగా కుందేరు డ్రైన్‌లో మురుగునీటి పారుదల లేకపోవడం, పూడికలు తీయని కారణంగా టన్నుల కొద్ది వ్యర్థాలు, చెత్త చేరడంతో పర్యావరణానికి హానికరంగా మారింది. భారీ ఎత్తున కుందేరు భూములు ఆక్రమణలకు గురవుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో కోట్ల విలువైన భూములు అక్రమణదారుల చెరలో ఉన్నాయి.

చీరాల పట్టణంలో ఒక భాగంగా ఉన్న కుందేరు డ్రైన్ బాపట్ల జిల్లాలోని కర్లపాలెం నుంచి చినగంజాం వరకు విస్తరించి ఉంది. పూర్వకాలంలో సొనలుగా పిలవబడే నీటి ఊటల ద్వారా వ్యవసాయం చేసే కాలంలో పంట పొలాల నుంచి వచ్చే వ్యర్ధ జలాలను సముద్రంలోకి తరలించేందు కోసం రైతాంగం ఈ కుందేరు డ్రైన్‌ను వినియోగించేవారు. ఆ తరువాతి కాలంలో భారీ వర్షాలు, తుఫానుల సమయంలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీటి వల్ల ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాల్లోని పంట పొలాలు మునిగిపోతూ వచ్చాయి. 1969లో వచ్చిన వరదల అనంతరం అదనపు నీటిని త్వరితంగా సముద్రంలోకి తరలించేందు కోసం ఈపురుపాలెం వద్ద, వేటపాలెం వద్ద రెండు స్ట్రయిట్‌కట్‌లను నిర్మించారు. అయితే ఈ రెండు స్ట్రయిట్‌లను నిర్మించే సమయంలో అధికారులు కుందేరు డ్రైన్ పారుదల గురించి పట్టించుకోకుండా అడ్డుకట్టలు వేశారు. ఈ కారణంగా కుందేరుకు ఈపూరుపాలెం వద్ద అడ్డుకట్ట పడింది. వేటపాలెం స్ట్రయిట్‌కట్ వద్ద మాత్రం సైఫన్ నిర్మించి దిగువకు మురుగునీరు వెళ్లేలా చూశారు. కానీ కొందరు అనధికారికంగా సదరు సైఫన్‌ను మూసివేయడంతో కుందేరులో పారుదల నిలచిపోయింది. ఈపురుపాలెం నుంచి బాపట్ల వైపు ఉన్న కుందేరులో చేరే మురుగునీరు పేర్లి డ్రైన్ ద్వారా సముద్రంలో కలుస్తుంది. కానీ ఈపురుపాలెం నుంచి చీరాల పట్టణం, వేటపాలెం మీదుగా వెళ్లే కుందేరు డ్రైన్‌లో పారుదల లేక, ఆక్రమణల కారణంగా సమస్యలు తలెత్తాయి.

ప్రధానంగా చీరాల పట్టణ మురుగు అంతా దిగువన ఉన్న కుందేరులో కలుస్తుంది. కానీ మురుగుపారుదల లేకపోవడంతో పెద్ద ఎత్తున వ్యర్థాలు చేరి కుందేరుకు ఎగువ, దిగువ ప్రాంతాలలోని భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. పెద్దఎత్తున చేరుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణాన్ని దెబ్బ తీస్తున్నాయి. పట్టణ మురుగుతో పాటు పెద్ద ఎత్తున చెత్తను కుందేరు ఒడ్డునే వేస్తూ వచ్చారు. పెద్దఎత్తున వ్యర్థాలు చేరి నీరు కలుషితం కావడంతో ప్రజల ఆరోగ్యాలకు ముప్పు ఏర్పడింది. ఈపురుపాలెం నుంచి వేటపాలెం, చినగంజాం వరకు సుమారు 30 కిలోమీటర్ల మేర ఉన్న కుందేరు డ్రైన్ వెడల్పు కిలోమీటరు వరకు ఉంటుంది. దాదాపుగా 1990 నుంచి కుందేరులో మురుగునీటి పారుదల నిలచిపోయిన నేపథ్యంలో ఇదే అదునుగా భావించిన కొందరు కుందేరుకు రెండు వైపులా భూ ఆక్రమణలకు పాల్పడ్డారు. ఈపురుపాలెం వద్ద కుందేరును కొందరు ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. చీరాల పట్టణం, కొత్తపేట వైపు కొందరు కుందేరును ఆక్రమించి వస్త్ర వ్యాపార సముదాయాలు, కళాశాలలు, డైయింగ్ పరిశ్రమలు పెట్టారు. బహుళ అంతస్తుల భవన నిర్మాణాలు జరిపారు. రియల్ ఎస్టేట్ వెంచర్లు వేశారు. వేటపాలెం-చినగంజాం మధ్య కుందేరు భూముల్లో రొయ్యల చెరువులు సాగు చేస్తున్నారు. కోట్ల విలువైన స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నప్పటికీ డ్రైనేజి శాఖ వారు గానీ, రెవెన్యూ అధికారులు గానీ పట్టించుకోనందున వందల ఎకరాలు ఆక్రమణలకు గురయ్యాయి. కుందేరులో మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతున్న నేపథ్యంలో చాలాకాలంగా దీని ప్రక్షాళన కోసం చేస్తున్న ప్రయత్నాలు ఏవీ ముందుకు సాగలేదు. పట్టణ పరిధిలో మురుగు ఎక్కడిదక్కడే నిలిచిపోవడం ప్రజల ఆరోగ్యాలకు పెనుముప్పుగా పరిణమించింది. ప్రధానంగా చీరాల పట్టణ పరిధిలో సరైన డ్రైనేజి వ్యవస్థ లేదు. చిన్నపాటి వర్షాలకే రోడ్లన్నీ జలమయమవుతున్నాయి. భారీ వర్షాలు కురిస్తే వరద నీరు కుందేరు నుంచి బయటకు వెళ్ళే వీలులేకుండా పోయింది. ఈ నేపథ్యంలో కుందేరులో పూడికలు తీసి ఆటంకాలు తొలగించి మురుగునీరు పారుదల అయ్యేలా చూడాల్సి ఉంది. చీరాల పట్టణ డ్రైనేజి మొత్తాన్ని కుందేరుకి అనుసంధానం చెయ్యాలి. కుందేరులో ఆక్రమణలు, ఆక్రమ కట్టడాలను తొలగించాలి. కుందేరులో మురుగు పారుదలకు అవరమైన విస్తీర్ణాన్ని గుర్తించి రెండు వైపులా గోడలు నిర్మించాలి. కుందేరుపై ఉన్న చప్టాల స్థానంలో విశాలమైన వంతెనలు నిర్మించాల్సి ఉంది. కుందేరుకు రెండు వైపుల ఉన్న మిగులు భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు నివేశనా స్థలాలుగా ఇవ్వాలి. నిషేధిత డైయింగ్ పరిశ్రమలను తొలగించడం ద్వారా భూగర్భజలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవలసి ఉంది. ఈ నేపథ్యంలో చీరాల ప్రాంత ప్రజాసంఘాల నేతలు కుందేరు డ్రైన్ అభివృద్ధి పోరాట కమిటీని ఏర్పాటు చేసి.. ఆక్రమణల చెరలో చిక్కి మురికికూపంగా మారిన కుందేరు ప్రక్షాళన కోసం ఉద్యమించారు. దశలవారీ ఆందోళనకు సిద్ధమయ్యారు. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు చొరవ తీసుకొని తగిన చర్యలు తీసుకోవడంతో పాటు నిధులు మంజూరు చేయించి కుందేరును బాగు చేసే చర్యలు తీసుకోవలసి ఉంది.

దర్శికి చేరిన సాగర్ జలాలు

ప్రజాశక్తి-దర్శి

దర్శిలోని ఒంగోలు బ్రాంచ్ కెనాల్‌కు చేరిన సాగర్ నీరు చేరింది. తాగునీటి చెరువులు నింపేందుకు సాగర్ జలాలను ప్రభుత్వం విడుదల చేసింది. దర్శిలోని ఎన్ఎపి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నింపేందుకు అధికారులు పంపింగ్ మొదలు పెట్టారు. బుధవారం మధ్యాహ్నం ఓబీసీకి ఆదనంగా 30 కి 730 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఎంఎస్‌పి డిడి ఈ అక్బర్ బాషా మాట్లాడుతూ తాగునీటి చెరువులు నింపేందుకు నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. దర్శిలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నింపేందుకు ఎన్ఏపీ ఈ రంగారావు ఏఈ మధుసూదన్‌రావు, నగర పంచాయతీ చైర్మన్ పిచ్చయ్య మోటార్లను పరిశీలించారు.

సమర్ధవంతంగా సర్వే

- జిల్లాలో 5.12 లక్షల ఓటర్లను సర్వే చేస్తాం..
- కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇంటింటి ఓటర్ల జాబితా సవరణపై చేపట్టిన సర్వే సమర్ధంగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ పి.రంజిత్‌బాషా చెప్పారు. ఓటర్ల సంక్షిప్త సవరణ జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్లో ఆయన సమావేశం నిర్వహించారు. ఇంటింటి సర్వేలో భాగంగా జిల్లాలో 5.12 లక్షల ఓటర్లను సర్వే చేస్తామని కలెక్టర్ తెలిపారు. గడిచిన 5 రోజుల్లో 35, 278 ఇళ్లు సర్వే చేశామన్నారు. 81 వేల 76 ఓట్లను సర్వే చేసినట్లు వివరించారు. జాబితాలో ఓట్ల సవరణ కోసం 2,357 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఓట్ల చేర్పుల కోసం 727 దరఖాస్తులు రాగా జాబితా నుంచి 384 ఓట్లను తొలగించేవిగా గుర్తించామన్నారు. సర్వే ప్రక్రియ జిల్లాలో పారదర్శకంగా నిర్వహిస్తున్నామన్నారు. ఓటర్ల సవరణ జాబితా ప్రక్రియలో ఆన్ లైన్ దరఖాస్తుల నమోదు, పరిశీలనపై ఎదురైన సాంకేతిక సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ ఏజెంట్లను నియమించుకోవాలన్నారు. ఓట్ల సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల సహకారం తప్పనిసరిగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. రాజకీయ పార్టీల నుంచి ఫిర్యాదులను ఆయన స్వీకరించారు. సమావేశంలో డి.ఆర్.ఓ కె.లక్ష్మీశివజ్యోతి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కష్ణకాంత్, బి.జే.పి నాయకులు రామకష్ణ, వై.సి.పి నాయకులు ఐ.మాల్యాద్రి, టి.డి.పి నాయకులు జి.శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పి.మహబూబ్ ఖాన్(రాజేష్) తదితరులు పాల్గొన్నారు.

నాయకులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా